# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 2 అక్టోబర్ 2025 పేజీలు : 10




## ప్రతిభావంతులకు ప్రోత్సాహం



**మెదక్**

శిక్షణా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందిని జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఫైరింగ్, పీపీటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన కానిస్టేబుల్ నరేశ్‌ను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి యువ సిబ్బంది కృషి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి తీసుకువెళ్తుందన్నారు. ఈ సందర్భంగా నరేశ్‌కు రివార్డు మంజూరు చేశారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ అల్తాఫ్ హుస్సేన్‌లను ఎస్పీ ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మీకు ఏవైనా సమస్యలు ఎదురైనా, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, శైలేందర్, ఎస్సైలు నరేశ్ భవానీ కుమార్, మణి పాల్గొన్నారు.

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలే

**మెదక్‌జోన్:**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఎవరైనా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 29 నుంచే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని అయితే మెదక్, తూప్రాన్, రామాయంపేట, నర్సాపూర్, మున్సిపల్‌ల్లో కోడ్ ఉండదని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే - మిగతా3లో



# జెడ్పీ పీఠానికే గురి




**మెదక్**

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. పట్టు కోసం కాంగ్రెస్..పునర్వైభవం కోసం బీఆర్ఎస్..ఉనికి కోసం బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించాయి. అయితే జెడ్పీ పీఠాన్ని చేజిక్కించుకోవాలని అటు అధికార పార్టీ కాంగ్రెస్ ఇటు ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ సర్వశక్తుల్ని కూడదీసుకుంటున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న కాంగ్రెస్ ఈ సారి పట్టు సాధించేందుకు కృషి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ప్రధానాస్త్రంగా ప్రయోగించే యత్నాల్లో ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడగాలని భావిస్తోంది. ఆ దిశగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు పార్టీ కేడర్‌ను బలోపేతం చేస్తున్నారు. గెలుపు అవకాశాలున్నవారికి, పార్టీ కోసం కష్టించిన వారికే టికెట్లు ఇవ్వాలని అధిష్ఠానం సూచించినట్లు సమాచారం. అలాగే సర్పంచ్ అభ్యర్థులను సైతం ఎంపిక చేయాలనే ఆలోచనతో ఉన్నారు. ఇక సొంత గ్రామాల్లో రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో కాంగ్రెస్ నుంచి జెడ్పీ పీఠాన్ని ఆశిస్తున్న ఓ పెద్దాయన, పక్క మండలం నుంచి బరిలోకి దిగేందుకు ప్రయత్నాలు ఆరంభించినట్లు తెలుస్తోంది. - మిగతా3లో

# జెడ్పీ' పీఠానికే గురి

-మొదటిపేజీ తరువాయి

గత పార్లమెంటరీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన బీజేపీని స్థానిక ఎన్నికల్లో సైతం వికసించేలా ప్రచార పర్వం కొనసాగించాలని ఆ పార్టీ భావిస్తోంది. ప్రధాని మోదీ పేరుతో యువతను, సామాన్య ప్రజానీకాన్ని ఆకట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.యువకులు, విద్యార్థికులపై పార్టీ ఆశలు పెట్టుకుంది. ఆర్ఎస్ఎస్ మూలాలున్న గ్రామాలపై దృష్టి పెట్టింది. గెలుపు అవకాశాలున్న అన్ని చోట్ల, గెలుపోటములను ప్రభావితం చేసే గ్రామాల్లో పోటీ చేయాలని భావిస్తోంది. ఇప్పటికే జిల్లాలో 'సేవా పక్షం'పేరిట ఎంపీ రఘునందన్‌రావు స్థానిక సంస్థల ఎన్నికల శంఖాన్ని పూరించారు. ఆయన ఎంపీగా ఎన్నికై న అనంతరం పలు రోడ్లు, సోలార్ దీపాలను మంజూరు చేయించారు. నియోజక వర్గంలో తరచూ పర్యటనలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

**పట్టు చేజారినివ్వకుండా బీఆర్ఎస్**

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఊడ్చేసిన బీఆర్ఎస్ తిరిగి పునర్వైభవం దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది. గత ఎన్నికల్లో 20 జెడ్పీటీసీ స్థానాలకు 18 స్థానాల్లో విజయం సాధించడంతోపాటు సుమారు 15 ఎంపీపీ స్థానాల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. అదే పట్టును కొనసాగించేందుకు 'ఇంటింటికీ బాకీ కార్డు'ను విస్తృతంగా ప్రచారంలోకి తీసుకెళ్లాలని ఆపార్టీ భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలను ఎండగట్టే విధంగా ప్రచార సరళి నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. గ్రామీణులను ఆకట్టుకునేలా డాక్యుమెంటరీలు రూపొందించినట్లు తెలుస్తోంది. రైతులకు యూరియ కష్టాలు, మహిళలకు రూ.2,500 ఫించన్, రూ.4 వేల నిరుద్యోగ భృతిని వంటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణుల్ని ఇతర పార్టీల్లోకి వెళ్లకుండా మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి కాపాడుకోగలిగారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై తరచూ ఆందోళనలు నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారు. అదే బలంతో ఎన్నికల పోరాటంలో నిలిచి విజయం సాధిస్తామన్న ధీమా వారిలో వ్యక్తమవుతోంది. ఇక బీఆర్ఎస్ నుంచి ఓ ప్రధాన నాయకుడికి సొంత ప్రాదేశిక నియోజక వర్గంలో జెడ్పీటీసీ రిజర్వేషన్ అనుకూలంగా వచ్చింది. ఆయన అక్కడి నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రెండో దశ నీట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశాల కోసం ఎదురు చూస్తున్న వాళ్లకు గుడ్ న్యూస్. ఇప్పటికే తమకు కావాల్సిన కాలేజీలో సీట్లను ఎంపిక చేసుకున్న విద్యార్థులు వాటి ఫలితాల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తగ్గట్టుగానే కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆ రెండో దశ సీట్ల కేటాయింపు వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. రెండో దశలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కేటాయింపునకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాల్సిన పని లేదు. నేరుగా అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పీడీఎఫ్ ఉన్న వివరాల్లో మీ పేరు మీకు కేటాయించిన కాలేజీ వివరాలను చెక్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసిన సెకండ్ ఫేజ్ ఎంబీబీఎస్, బీడీఎస్ జాబితా పీడీఎఫ్‌లో ర్యాంకులు, రోల్ నెంబర్ వారిగా కేటాయించిన కాలేజీల వివరాలు ఇచ్చారు. అందులో మీరు మీ మెరిట్ ఆధారంగా సాధించిన కాలేజీ గురించి చూడొచ్చు. ఇందులో ర్యాంకు, కేటగిరి, రిజర్వేషన్లు ఇతర ప్రాధాన్యతల ఆధారంగా కేటాయింపులు జరిగాయి. వాటిని చెక్ చేయవచ్చు. మీ పేరుకు ఎదురుగా అన్ని వివరాలు పొందుపరిచారు. మీరు డౌన్‌లోడ్ చేసిన రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్, పీడీఎఫ్‌ను ప్రింట్ తీసి పెట్టుకోవాలి. ఇందులో మీకు కేటాయించిన కాలేజీ నచ్చినట్టు అయితే తర్వాత ప్రక్రియ పూర్తి చేయాలి. ఆ కాలేజీకి వెళ్లి ఫీజు చెల్లించి మిగతా వివరాలు అందజేయాలి. అప్పుడే మీకు కేటాయించిన సీటు మీకు కన్ఫామ్ అవుతుంది. లేకుంటే గడువు లోపు ఈ పని పూర్తి చేయకుంటే మాత్రం సీట్లు క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంటుంది. మీరు నీట్ అప్లికేషన్ నింపేటప్పుడు ఇచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్‌కి కూడా వివరాలు పంపించారు. ఒక్కసారి చెక్ చేసుకోండి. కొన్ని సార్లు మెయిల్‌లో వివరాలు స్పామ్‌లోకి వెళ్లి ఉంటాయి. అందులో కూడా చెక్ చేయాల్సిన అవసరం ఉంది. మీకు కేటాయించిన కాలేజీ పేరుతో మీకు అలాట్మెంట్ లెటర్ వచ్చి ఉంటుంది. దాన్ని డౌన్‌లోడ్ చేయాలి అంటే కచ్చితంగా అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. అప్పుడే దాన్నిడౌన్ లోడ్ చేసుకోగలరు. కాలేజీకి వెళ్లినప్పుడు కచ్చితంగా ఇది ఇస్తేనే మీరు తర్వాత ప్రక్రియ పూర్తి చేయడానికి వీలవుతుంది. డౌన్‌లౌడ్ చేసిన తర్వాత ఎంబీబీఎస్ అభ్యర్థులు నలభై వేలు, బీడీఎస్ అభ్యర్థులు ఇరవై వేలు చెల్లించాలి. అలా చెల్లించిన తర్వాత మీ సీటును హోల్డ్ చేస్తారు. ఒక తేదీని మీకు ఇస్తారు. ఆ తేదీ లోపు మీరు కాలేజీకి వెళ్లి మిగతా ప్రక్రియ పూర్తి చేయాలి. ఆన్‌లైన్‌లో వివరాలు అందివ్వకుండా కూడా కాలేజీకి వెళ్లినా ప్రయోజనం ఉండదు. ఈ రెండింటిలో ఏది చేయకున్నా సరే మీ సీటును రద్దు చేస్తారు. తర్వాత విడత కౌన్సెలింగ్స్‌లో ఆ సీటును ఉంచుతారు. అందుకే కచ్చితంగా ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి. నచ్చిన సీటు రాని వాళ్లు తర్వాత విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు.

## మీరు ప్రయాణించే రోడ్డు గుంతలు పడిందా..? మొబైల్‌తో ఆ సమస్య...

కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో ఒక వ్యక్తి రోడ్డు బాగా లేదని అక్కడే కూర్చొని నిరసన తెలిపాడు. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ గా మారింది. అయితే చాలామంది అతడు చేసేది చాలా కరెక్ట్ అని సోషల్ మీడియాలో కామెడీ చేశారు. అయితే అతడు చేసే పనిని మనం కూడా చేసే అవకాశం ఉంటుంది. కానీ నిరసన ద్వారా కాకుండా ప్రభుత్వానికి రోడ్డు సమస్య తెలియజేయవచ్చు. అయితే సాధారణంగా ఈ సమస్య ప్రభుత్వానికి తెలపాలంటే కాస్త ఇబ్బందులే ఉంటాయి. కానీ ఆన్లైన్లో దీని గురించి తెలిపితే ప్రభుత్వం వెంటనే స్పందించే అవకాశం ఉంటుంది.ప్రతిరోజు ప్రయాణం చేసే సమయంలో గుంతలు పడే రోడ్లు.. ధ్వంసం అయ్యే రోడ్లు చూస్తూ ఉంటాం. కానీ రోడ్లు బాగా ఉండాలని కోరుకుంటాం. అయితే ఈ సమస్యను ఇతరులు ప్రభుత్వానికి చెబితే బాగుండు అని కొందరు అనుకుంటే.. మరికొందరు మాత్రం రకరకాల మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఉంటారు. అయితే ఇకనుంచి ఆన్లైన్లో దీనిని తెలిపి రోడ్డు సమస్యను పరిష్కరించుకోవచ్చు. అందుకోసం మొబైల్ లోని ఈ వెబ్సైట్ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది.ఉనీనీణశ్రీవ లోకి వెళ్లిన తర్వాత అఖ ణఱీజీవ అని టైప్ చేయాలి. ఇలా డిస్ప్లే అయినా మొదటి వెబ్సైట్లోకి వెళ్ళాలి. ఇక్కడ ఏ ప్రాంతంలో అయితే సమస్య ఉందో.. దాని గురించిన పూర్తి వివరాలు అందించాలి. అయితే అంతకుముందు రోడ్డు ఫోటోలు తీసుకోవాలి. ఇప్పుడు వెబ్సైట్లో పూర్తి వివరాలు అందించిన తర్వాత ఫోటో ఆప్షన్ వద్ద క్లిక్ చేసి రోడ్డు సమస్య ఉన్న ఫోటోలను అప్లోడ్ చేయాలి. ఇలా అప్లోడ్ చేసిన తర్వాత 15 లేదా 20 రోజుల్లో ఈ రోడ్డు సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది.ఎందుకంటే ఈ రోడ్డు సమస్య లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొందరిని నియమించింది. వీరికి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే ఆయా గ్రామాలు లేదా పట్టణాల్లోకి సంబంధిత అధికారులు లేదా సిబ్బందిని పంపి రోడ్డు సమస్యను పరిష్కరిస్తారు. ఇది ప్రభుత్వానికి చెందిన వెబ్సైట్ కావడంతో ఇందులో పౌరులు ఎవరైనా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఫిర్యాదు చేసే సమయంలో ఆ సమస్య నిజమైనదిగా ఉండాలి. కొందరు తప్పుడు ఫోటోలు పెట్టి సమయాన్ని వృధా చేసే అవకాశం ఉంటుంది. అలా చేస్తే అప్లోడ్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల రోడ్డుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా.. ఈ విధంగా పరిష్కరించుకోవచ్చు.

## తీన్మార్ మల్లన్నపై నెట్టింట సెటైర్లు

హైదరాబాద్ : ఏపీలో పక్కన పెడితే.. తెలంగాణలో రాజకీయ పార్టీలు కొత్తవి పుట్టుకొస్తున్నాయి. గతంలో వివిధ పార్టీలు మారిన వారు.. ఆ పార్టీల ద్వారా పదవులు పొందిన వారు కొత్త రాజకీయ క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో తీన్మార్ మల్లన్న కూడా ఒకరు. గతంలో తీన్మార్ మల్లన్న బిజెపిలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్సీ అయ్యారు. కొంతకాలానికి ఆ పార్టీకి వ్యతిరేక స్వరం వినిపించడం మొదలుపెట్టారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు. అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.

## దసరా గాంధీ జయంతి సందర్భంగా మాంసం మద్యం దుకాణాల కు జోర్ గిరాకీ...



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ పెద్ద శంకరంపేట్ కేంద్రంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి దసరా ఒకేరోజు రావడంతో అటు మద్యా షాపులు ఇటు మాంసానికి దుకాణంలో జోర్ గిరాకీ సంతరించుకుంది. పెద్ద శంకరంపేట మండల్ లోని ప్రజలు ఉదయం నుండి మాంసం మరియు మద్యం షాపుల దుకాణాల కాడ బారులు తీశారు. మండలాల నుంచి వచ్చిన ప్రజలకు తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రోడ్లపై టూ వీలర్ వెహికల్స్ ఫోర్ వీలర్ వెహికల్స్ ఆపడం వల్ల ఆర్టీసీ బస్సులు అరగంటసేపు రోడ్లపై నిలిపివేశారు. గందరగోళం పరిస్థితులలో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని ట్రాఫిక్ సమస్యలను తొలగించారు.

## కోడ్ ఉల్లంఘిస్తే చర్యలే

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థులు ప్రచారానికి 3 రోజులు ముందుగానే అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా కోడ్ ఉల్లంఘించినట్లు, డబ్బులు పంచినట్లు సమాచారముంటే కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎవరూ రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకెళ్లకూడదని, పెళ్లిళ్లు, ఆస్పత్రి ఖర్చులు, పిల్లల కాలేజీ ఫీజులు చెల్లించేందుకు అంతకుమించి డబ్బు తీసుకెళ్లి పట్టుబడితే సరైన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. పేపర్, టీవీ, సోషల్ మీడియా యాడ్స్ విషయంలో పార్టీలు, అభ్యర్థులు ఎంసీఎంసీ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు.

# భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి.

మెదక్ విభాగ్ సహ కార్యవాహ బి నర్సింలు....

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి బీ** భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్ఎస్ఎస్ మెదక్ విభాగ్ సహా కార్యవాహ బి నర్సింలు అన్నారు.. పెద్ద శంకరంపేటలో టిటిడి కళ్యాణమండపంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన విజయదశమి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. 1925 వ సంవత్సరంలో డాక్టర్ జి హెడ్గేవర్ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సంస్థను ప్రారంభించారని వివరించారు.. హిందూ సంఘటన ధ్యేయంగా నిరంతరం ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.. ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తవుతుందని వంద సంవత్సరాల రాష్ట్రీయ స్వయంసేవ సాధించిన విజయాలు తదితర విషయాలను వివరించారు. పంచ పరివర్తనలో భాగంగా కుటుంబ ప్రబోధన్




సామాజిక సమరసత స్వదేశీ పర్యావరణ పరిరక్షణ. పౌర విధులు అంశాలపై ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో స్వయం సేవకులు మహిళలు పాల్గొన్నారు..

# అంగరంగ వైభవంగా బోరంచలో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు.

**కల్హే ర్. 1. అక్టోబర్. ట్రప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్ర మైన కల్హే ర్. నిజాంపేట్. తదితర మండల కేంద్రాలలో గ్రామాలలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి.గత వారం రోజులుగా బతుకమ్మను రకరకాల పువ్వులతో గుణక పువ్వు,తంగేడు పువ్వు, బంతిపూలు, చామంతి పూలు, తీరక పూలతో అందంగా అలంకరించిన గునుక పువ్వును రకరకాల రంగులు తో బతుకమ్మను గుమ్మడి ఆకులు పరిచి అనేక రకాల పూలతో అలంకరించి పసుపుతో అందంగా గౌరమ్మను తయారుచేసిన ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మను తీసుకొని ప్రతి ఆడపడుచులు పాటలతో బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సవాలతో గడిపారు. తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజు సద్దుల బతుకమ్మ ఆఖరి బతుకమ్మ ప్రత్యేకంగా ఉంటుంది.గ్రామంలో హనుమాన్ మందిరం,



వాడవాడలో, బతుకమ్మ పెట్టి ఆడపడుచులు,చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా ఆడుతూ పాడుతూ బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు.అనంతర గ్రామ శివారులో ఉన్న నదిలో లో బతుకమ్మను నిమజ్జనం చేయడం చేశారు.అనంతరం తెచ్చుకున్న సద్దుల బతుకమ్మ ప్రసాదాలను ప్రతి ఆడపడుచులు ఒకరికొకరు సమర్పించుకోని వాను బొట్లు తీసుకొని ఆనందంగా గడిపారు.

# కొడిపల్లి సద్దుల బతుకమ్మ సంబరాలు

హాజరైన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి,
గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్1** మండల కేంద్రంలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ బతుకమ్మ వేడుకలకు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు డప్పు వైయిద్యలతో లతో ఊరేగింపుగా గ్రామ ప్రధాన వీధులైన మార్కెట్ వద్ద , హనుమాన్ ఆలయం వద్ద, పల్లె గడ్డ , పలు కాలనీల యువతులు డిజె సౌండ్ పై కోలాటం ఆడారు అనంతరం గ్రామ శివారులోని మినీ ట్యాంక్ బండ్ పై బతకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మలు ఆడారు. డి జె సౌండ్ పై చేసిన కోలాట ఆటలు పలువురిని ఆకట్టుకున్నాయి .. గ్రామ పురోహితులు ,సుమన్ శర్మ అతిథులతో బతుకమ్మ ,గంగమ్మ , గౌరమ్మ , కట్ట మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు



తెలియజేశారు .పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ప్రజలదని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిలుముల దుర్గారెడ్డి, చిలుముల చిన్నంరెడ్డి,చంద్రం దుర్గా గౌడ్ , చంద్రం కృష్ణ గౌడ్ , కొడ శ్రీనివాస్ గుప్తా , పోల నవీన్ కుమార్ , ,పుండరీకం గౌడ్ , మోతిలాల్ గౌడ్ చిరంజీవి, ప్రవీణ్ రెడ్డి ,శ్రీనివాస్ యాదవ్ , , సుధాకర్ రావు , రాములు , గ్రామ పెద్దలు యువకులు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు



**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి.** మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 01: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ పురస్కరించుకొని మెదక్ జిల్లా ప్రజలకు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.దసరా ప్రజల జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, దసరా పండుగ మనిషిని మంచిమార్గంలో నడిపించడానికి ఒక స్పూర్తిగా నిలుస్తూ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లి విరియాలని, ప్రతి ఒక్కరూ అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని, తొమ్మిది రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్న ప్రజలు విజయదశమిని దసరా ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటూ, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, దుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## మండల ప్రజలందరికీ విజయదశమి శు భాకాంక్షలు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 1,** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా సందర్భంగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ కొల్చారం మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తు చేస్తూ, ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి ఆకాంక్షిస్తాయి. ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆకాంక్షించారు.ఈ దసరా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు.